## క్లుప్తంగా

### నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

**గోరంట్ల:** మండలంలోని మందలపల్లి పంచాయతీ పరిధిలోని ఖాజాపురం, మందలపల్లి, జావుకులదిన్న గ్రామాల్లో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రఘునాథగుప్తా, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మందలపల్లిలో ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే శంకరనారాయణ అధ్యక్షతన కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.
**మడకశిరరూరల్:** మండల పరిధిలోని ఛత్రం సచివాలయ పరిధిలోని సీ రంగాపురం లో శుక్రవారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కవిత, సర్పంచ్ చన్నయ్య తెలిపారు.

### అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

**లేపాక్షి:** కోడిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీఓ రెడ్డిరమణమ్మ గురువారం ఉదయం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద, వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ కిట్ తదితర పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి, వారి సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రక్తహీనత కలిగిన వారిని గుర్తించి సంబంధిత ఆస్పత్రులకు సిఫార్సు చేయాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు లీలావతి, కళావతి పాల్గొన్నారు.

### మొక్కజొన్న పంటలో పొలం బడి

**లేపాక్షి:** మండల కేంద్రంలో గురువారం వ్యవసాయశాఖ అధికారులు మొక్కజొన్న పంటలో పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. మేలైన యాజమాన్య పద్ధతులు, మిత్ర పురుగుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. ఎకరానికి నాలుగు చొప్పున లింగాకర్షక బుట్టలు వాడాలని సూచించారు. దీంతో పురుగుల ఉధృతిని అంచనా వేయవచ్చన్నారు. ఆకు కత్తిరింపుపై క్షుణంగా వివరించారు.

### ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలు సురక్షితం

**పరిగి:** ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలు సురక్షితమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్వరూపరెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో గర్భిణులకు బీపీ, షుగర్ లెవెల్స్, రక్తహీనత, హిమోగ్లోబిన్ శాతం, బరువు తదితర వైద్య పరీక్షలను నిర్వహించి, స్కానింగ్ చేశారు. అనంతరం స్థానిక దివ్య ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పరిగి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో గర్భిణులకు భోజన వసతి కల్పించారు.

### ఆలయాభివృద్ధికి విరాళం


విరాళం అందిస్తున్న నాగేంద్ర రావు

**పావగడ:** తాలూకాలోని నాగలమడక హోబళికి చెందిన క్యాతగానచెరువు గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి స్థానిక యువజన కాంగ్రెస్ నాయకుడు నాగేంద్ర రావు గురువారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ జెడ్పీ సభ్యుడు హెచ్.వి వెంకటేష్, శంకరరెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### శుభకార్యం

**సోమందేపల్లి:** మండల కేంద్రంలోని చౌడేశ్వరి కల్యాణ మండపంలో గురువారం జరిగిన వివాహ వేడుకలకు ఎమ్మెల్యే శంకర నారాయణ హాజరయ్యారు. నూతన వధూవరులు రాజశేఖర్, రాజేశ్వరిని ఆశీర్వదించారు.

### చింత ఫలసాయం వేలం

**మడకశిర(అగళి):** అగళి మండల పరిధిలోని మధూడి పంచాయతీలోని చింత చెట్లను గురువారం గ్రామ సచివాలయంలో సర్పంచ్ శివకుమార్ సమక్షంలో వేలం పాట నిర్వహించారు. శ్రీనివాసులు రూ.40 వేలకు చింతచెట్లను దక్కించుకున్నట్లు ఈఓఆర్డీ పద్మావతి తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ఫణిరాజు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక


ఉపాధ్యాయులతో విద్యార్థిని ఎస్.అంకిత

**మడకశిరరూరల్:** ఇటీవల నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 త్రోబాల్ పోటీల్లో మణూరు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎస్.అంకిత ఉత్తమ ప్రతిభ కనబరచడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ అనిత తెలిపారు. గురువారం హెచ్‌ఎం వెంకటేష్, ఉపాధ్యాయ బృందం అంకితను అభినందించారు. క్రీడల్లో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు.

# సీఎం జగన్‌కే మా దీవెనలు



ఈ చిత్రంలో కనిపిస్తున్న మహిళ పేరు ఆడివక్క. మడకశిర మండలం దిగువ ఈచలెడ్డి గ్రామం. ఈమె కుటుంబానికి వైఎస్సార్ ఆసరా ద్వారా రూ.11,678, పంటల బీమా రూ.542, రైతు భరోసా కింద రూ.22,500 జగనన్న వసతిదీవెన ద్వారా రూ.25,000, పింఛన్ కానుక ద్వారా రూ.64,250, వైఎస్సార్ సున్నా వడ్డీ ద్వారా రూ.2,648, జగనన్న వసతి దీవెన కింద రూ.10,800 చొప్పున లబ్ధి చేకూరింది. తమ కుటుంబానికి భరోసా కల్పించిన సీఎం వైఎస్ జగన్ మేలు ఎప్పటికీ మరువలేమని ఆడివక్క హర్షం వ్యక్తం చేసింది.



ఈ చిత్రంలో కనిపిస్తున్న రైతు పేరు భీమప్ప. మడకశిర మండలం దిగువ ఈచలెడ్డి గ్రామం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఇతడి కుటుంబానికి వైఎస్సార్ ఆసరా ద్వారా రూ.24,038, వైఎస్సార్ రైతు భరోసా కింద రూ.40,500, పింఛన్ కానుక ద్వారా రూ.1,07,000, వైఎస్సార్ చేయూత ద్వారా రూ.37,500, సున్నా వడ్డీ కింద రూ.1,643 చొప్పున లబ్ధి చేకూరింది. సీఎం వైఎస్ జగనన్నకు రుణపడి ఉంటామని భీమప్ప హర్షం వ్యక్తం చేశారు. మళ్లీ సీఎంగా గెలిపించుకుంటామని చెబుతున్నాడు.


పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

- పేదలకు అండగా నిలుస్తున్నారు..
- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో లబ్ధిదారుల హర్షం

**మడకశిరరూరల్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదలకు అండగా ఉంటూ సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందిస్తున్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా మళ్లీ జగనన్నకే మా దీవెనలు ఉంటాయని లబ్ధిదారులు, మహిళలు స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా అర్హత ఉన్న వారికి వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను సక్రమంగా అందిస్తున్న ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేన్నారు. మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌ను గెలిపించుకుంటే మాలాంటి పేదల ప్రజలు మరింతగా అభివృద్ధి చెందుతామని తెలిపారు. గురువారం ఛత్రం సచివాలయ పరిధిలోని దిగువ ఈచలెడ్డి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి.. అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. గత మూడేళ్లలో ప్రతి ఇంటికీ మంజూరైన పథకాలతో కూడిన బుక్‌లెట్లను అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. అనంతరం గ్రామంలో ప్రజలు తెలియజేసిన చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు పరిచిన నవరత్నాలల్లో సంక్షేమ పథకాలే తమ కుంటుంబానికి భరోసా కల్పించాయని మహిళలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

**వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలి..**

ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మూడున్నర ఏళ్ల పాలనలోనే 95 శాతానికి పైగా హామీలు అమలు చేశారని ఎమ్మెల్యే తిప్పేస్వామి అన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్ జగన్‌కే దుక్కుతుందన్నారు. మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించి ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నారని వివరించారు. సీఎం జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, సర్పంచ్ చన్నయ్య, ఎంపీటీసీ హనుమంతరాయప్ప, సింగల్ విండో అధ్యక్షుడు రామిరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు నాగరాజుగౌడు, అనిత వైస్ ఎంపీపీలు శ్రీరామరెడ్డి, ఎస్ఎన్ మూర్తి, తాలుకా బీసీ సెల్ అధ్యక్షుడు తిమ్మప్ప, మండల నాయకులు జమ్మానిపల్లి మూర్తి, కిష్టప్ప, దొడ్డయ్య, రంగస్వామి, హనుమంతరాయప్ప, శివగంగప్ప, రంగనాథ్, దేవ్లా నాయక్, ఎంపీడీఓ సోనిబాయి పాల్గొన్నారు.

**మళ్లీ మన ప్రభుత్వమే రావాలి**

**మడకశిరరూరల్:** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తేవడానికి పార్టీ శ్రేణులు శ్రమించాలని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి కోరారు. గురువారం సాయంత్రం వ్యవసాయ మార్కెట్ యార్డులో మడకశిర రూరల్ మండల సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మరోసారి వైఎస్సార్‌సీపీ గెలిచేందుకు కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ స్థాయిలో కలసి కట్టుగా పని చేయాలన్నారు. సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. పార్టీని మరింతగా బలోపేతం చేయాలన్నారు. కన్వీనర్లు, గృహసారథులు కీలక పాత్ర పోషించాలన్నారు. రానున్న ఎన్నికల్లో మడకశిర నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగుర వేయాలన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలన్నారు. గ్రామస్థాయిలో టీడీపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరన్నారు. మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. అందరికీ అండగా ఉంటామన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు రామిరెడ్డి, డైరెక్టర్ నాగరాజు, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సభ్యురాలు సరోజమ్మ, వైస్ ఎంపీపీలు మూర్తి, శ్రీరామరెడ్డి, తాలుకా బీసీ సెల్ అధ్యక్షుడు తిమ్మప్ప, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మంజునాథ్, మండల జగనన్న సచివాలయ కన్వీనర్ నాగేంద్రయాదవ్, కన్వీనర్లు, పాల్గొన్నారు.

## చంద్రబాబు మోసాలు ప్రజలకు చెప్పండి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

- ఎమ్మెల్యే శంకరనారాయణ

**పెనుకొండ:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు గృహసారథులు కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణపేర్కొన్నారు. గురువారం పట్టణంలోని వర్షికా ఫంక్షన్ హాల్‌లో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వార్డు వలంటీర్లు పట్టణ ముఖ్య నాయకులు, సర్పంచులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఇందులో భాగంగా ప్రజలతో జగనన్న సంక్షేమ పాలనపై మాట్లాడి వారి అభిప్రాయాలను టిక్ రూపంలో పుస్తకంలో నమోదు చేయాలన్నారు. అదే విధంగా స్టిక్కర్‌లను సెల్‌ఫోన్‌కు అంటించాలని, ఇళ్లకు సైతం పెద్ద సైజులో ఉన్న స్టిక్కర్లకు అతికించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, వార్డు వలంటీర్లను సమన్వయం చేసుకుని ముందు కెళ్లాలన్నారు. పార్టీ అందజేసిన పూర్తి ప్రచార సామగ్రిని గృహ సారథులకు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రచారంలో చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. బైబై బాబూ అన్న నినాదాన్ని ప్రతి గడపలో ప్రజలకు తెలపాలన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబుకు అధికారం ఇస్తే సంక్షేమ పథకాలు పూర్తిగా గల్లంతయ్యే ప్రమాదం ఉందన్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం జగన్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 98 శాతం అమలు చేశారన్నారు. దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చారన్నారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వార్డు వలంటీర్లు సమన్వయంతో ప్రతి ఇంటికీ వెళ్లాలని కోరారు. సమావేశంలో పట్టణ కన్వీనర్ బోయ నరసింహ, మండల కన్వీనర్ నాగలూరు బాబు, ఎంపీపీ గీత, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీరాములు, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్ ఖాన్, వైస్ చైర్మన్ సునిల్, సింగిల్‌విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు, మాజీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామ్మోహన్ రెడ్డి, సర్పంచులు నాగమూర్తి, నాగరాజు, కౌన్సిలర్లు భాస్కర్‌నాయక్, రామాంజినేయులు, ముఖ్యనాయకులు యాసిన్, ఫరీద్, గణేష్, క్రిష్టప్ప, మారుతి, బోయబాబు, శ్రీరాములు, మున్నీర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## వేడుకగా చదువుల పండగ


వివిధ వేషధారణలో ఉన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

**పావగడ:** ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులను ఒక్క చోట చేర్చి వివిధ వేషధారణలతో అలంకరించి ఆడుతూ పాడుతూ చదువును నేర్చుకుంటూ ప్రతిభను చాటే పండగే చదువుల పండగ అని ఉపాధ్యాయుల సంఘం గౌరవాధ్యక్షుడు ఐఏ నారాయణప్ప తెలిపారు. గురువారం తాలూకాలోని వైఎన్ హొసకోట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో వైఎన్ హొసకోట క్లస్టర్ స్థాయి చదువుల పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవకాశాలు అందరికీ దొరకవని, దొరికినప్పుడు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అక్షర దాసోహ ఏడీ శంకరప్ప మాట్లాడుతూ.. చదువు నేర్చుకోవడం నిరంతర ప్రక్రియ అన్నారు. ఉపాధ్యాయ సంఘం రాజ్య డైరెక్టర్ రామాంజినప్ప మాట్లాడుతూ.. చదువుల పండగలో నాలుగు విభాగాల్లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తామన్నారు. అంతకుముందు విద్యార్థులు వివిధ వేషధారణలో ర్యాలీ చేపట్టారు. ఉపాధ్యాయులు సైతం కాగితపు కిరీటాలు ధరించి ఆకట్టుకున్నారు.

## సమస్యల పరిష్కారానికే గ్రామసభలు


మాట్లాడుతున్న అధికారులు

**అమరాపురం:** గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మునిస్వామి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని 11 గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా కార్యదర్శులు ఈరన్న, మనోహర్ శర్మ తదితరులు మాట్లాడారు. గ్రామాల్లో కనీస వసతులు కల్పించడమే గ్రామసభల ఉద్దేశమన్నారు. మరుగు కాలువల నిర్మాణం, సీసీ రోడ్ల ఏర్పాటు తదితర సమస్యలను పరిష్కరించాలని వార్డు సభ్యులు కోరారు. మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు తయారు చేసుకుని అభివృద్ధి చేస్తామని అధికారులు తెలిపారు. ఇంటి, కుళాయి పన్నులు వసూలు చేయాలన్నారు. స్థానికంగా వనరుల అభివృద్ధి గురించి ప్రణాళిక రూపొందించుకుని అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు గిరిజమ్మ, నాగవేణి, గోవిందప్ప, వాగేష్, హనుమక్క, గిరిజమ్మ, మంజుళ పాల్గొన్నారు.

### నూతన పింఛన్ల పంపిణీ


డయాలసిస్ బాధితుడికి పింఛన్ అందజేస్తున్న దృశ్యం

**హిందూపురం:** కులమత రాజకీయాలు, సిఫార్సులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అని వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి అన్నారు. గురువారం చౌళూరు గ్రామంలో డయాలసిస్ బాధితుడుకి మంజూరైన రూ.10 వేల పింఛన్ అందజేశారు. పంచాయతీలో కొత్తగా 32 పింఛన్లు మంజూరైనట్లు వెల్లడించారు. జగనన్న ప్రభుత్వంలో సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వెళ్లి, పింఛన్లు అందజేస్తున్నారని పేర్కొన్నారు.

### సమయానికి బస్సులు నడపాలి

**రొద్దం:** పెనుకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించడం లేదని గురువారం సాయంత్రం పావగడ-పెనుకొండ ప్రధాన రహదారిపై విద్యార్థులు ధర్నాకు దిగారు. ఆర్టీసీ బస్సులు సమాయానికి నడపక పోవడంతో కళాశాల, పాఠశాలలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు.. ఆర్టీసీ అధికారులతో మాట్లాడతామని విద్యార్థులకు సర్దిచెప్పి ఆందోళన విరమింపజేశారు.

### నీటి సమస్య తీర్చాలి

**మడకశిర:** నగర పంచాయతీలోని చౌటిపల్లిలో నెల కొన్న తాగునీటి సమస్యను తీర్చాలని గురువారం మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపై నిరసన చేపట్టారు. కొళాయిలకు సక్రమంగా నీరు సరఫరా కాక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. దెబ్బతిన్న కొళాయిలకు మరమ్మతులు చేసి సక్రమంగా నీటిని సరఫరా చేయాలన్నారు. సక్రమంగా నీటిని సరఫరా చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## ఉపాధిహామీ పథకంతో వలసల నివారణ


అవార్డు అందుకుంటున్న టీఏ తిరుమల గౌడ్

**అమరాపురం:** మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు లబ్ధి పొందతున్నారని ఎంపీపీ ఈరన్న, ఎంపీడీఓ మునిస్వామి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ ఉపాధి హామీ పథకం వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు, కూలీలు ఎంతగానో అభివృద్ధి చెందారన్నారు. ఈ పథకం ద్వారా వలసలు పూర్తిగా నివారించామన్నారు. ఉన్న ఊరిలోనే పనులు దొరకడంతో కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మండల పరిధిలోని కె.శివరం గ్రామ పొలంలో ఉపాధి హామీ కూలీలు కేక్ కట్ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. అనంతరం కూలీలకు విరివిగా పనులు కల్పించిన టీఏలకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, కో-ఆప్షన్ సభ్యుడు రసూల్ బాషా, ఏపీఓ హెప్సీ పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత

**పరిగి:** స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదివిన బోయ రవికుమార్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం 1991-92 బ్యాచ్ ఏడో తరగతి పూర్వ విద్యార్థులు గురువారం రూ.20 వేలు ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో శివశంకర్, తిమ్మప్ప, షబ్బీర్, అశ్వర్థ నారాయణ, ఇర్షాద్ పాల్గొన్నారు.

### పింఛన్ల పంపిణీలో పురం టాప్

**హిందూపురం:** పట్టణంలో 13,190 మొత్తం పింఛన్లు ఉండగా.. గురువారం సాయంత్రానికి 12,758 మందికి వలంటీర్లు పింఛన్ సొమ్ము అందజేశారు. 96.72 శాతం పింఛన్ల పంపిణీతో అనంతపురం, సత్యసాయి ఉమ్మడి జిల్లాల్లో హిందూపురం మొదటి స్థానంలో నిలిచింది.

**ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత**

ప్రమాదవశాత్తూ కాలికి గాయాలు కావడంతో స్థానిక 38వ వార్డుకు చెందిన బాబయ్య అనే వృద్ధుడు అనంతపురంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వలంటీర్ రవితేజ అనంతపురానికి వెళ్లి పింఛన్ అందజేశారు.

### మొక్కలతో పర్యావరణ పరిరక్షణ


మహిళలకు ఔషధ మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**హిందూపురం:** మానవ మనుగడకు చెట్లు కీలకమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, కమిషనర్ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఏంజిల్ ఐటీఏ కేర్ స్వచ్ఛంధ సంస్థ సౌజన్యంతో స్థానిక 11వ వార్డు కౌన్సిలర్ అంజలి ఆధ్వర్యంలో మోడల్ కాలనీలో ఔషధ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇంటి పెరట్లో మొక్కలు పెంచుకోవాలన్నారు. ప్రతి వార్డులో ఇంటి వద్ద ఖాళీ స్థలాల్లో మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్ రహమత్‌బీ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**పెనుకొండ రూరల్:** మండల పరిధిలోని రాజేశ్వరి కాలనీకి చెందిన కురుబ కిష్టప్ప (62) అనారోగ్యంతో బెంగళూరులోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అలాగే కిడ్నీ సమస్యతో బాధపడుతూ కురుబ అనిల్ (29) బుధవారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే శంకరనారాయణ గురువారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. కిష్టప్ప మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

### గరుడ వాహనంపై శ్రీవారి వైభవం



**హిందూపురం:** పట్టణంలోని మెయిన్ బజారులోని పేట వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. వెంకటేశ్వరుడికి గురువారం ఉదయం నుంచి ప్రత్యేక అలంకరణ గావించి అభిషేకాలు, తిరుమంజిన సేవ, ప్రాకారోత్సవం చేపట్టారు. రాత్రికి ఉత్సవ మూర్తులను గరుడ వాహనంపై కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగించారు. నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ నరసింహమూర్తి పాల్గొన్నారు.

### నివేదికలు తయారు చేయాలి

**రొద్దం:** మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో గురువారం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ఎంపీడీఓ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య, మహిళా పోలీస్, ఐకేపీ, పంచాయతీ కార్యదర్శులు సంబంధించిన శాఖల వివరాలను సర్వే చేసి నివేదికలు తయారు చేయాలన్నారు. నివేదికలు సమగ్రంగా ఉండాలని ఎంపీడీ రాబర్ట్‌విల్సన్ చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనంతచారి పాల్గొన్నారు.

### భూముల పరిశీలన


పాలసముద్రం సమీపంలో భూముల వివరాలను తెలుసుకుంటున్న రెవెన్యూ ఉన్నతాధికారులు

**గోరంట్ల:** మండల పరిధిలోని పాలసముద్రం రెవెన్యూ పొలంలో సర్వే నంబర్ 99-1లోని 58 సెంట్ల భూమి, 99-3లోని 3.92 సెంట్ల భూమి, 99-4లోని 2.46 సెంట్ల భూమిని పలువురు కొనుగోలు చేసి తమకు అన్యాయం చేస్తున్నారని ఇటీవల స్పందన కార్యక్రమంలో కలెక్టర్ బసంత్‌కుమార్‌కు ఎరుకల రత్నమ్మ, అనురాధ ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ విచారణ జరిపి నివేదిక సమార్పించాలని పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తీక్, పుట్టపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారి భాగ్యరేఖ, జిల్లా ట్రిబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమోహన్‌రాంను ఆదేశించారు. గురువారం రెవెన్యూ అధికారులు ఆయా సర్వే నంబర్లలోని భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదే విధంగా భూ రికార్డుల్లో క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులపై ఆరా తీశారు. కార్యక్రమంలో గోరంట్ల తహసీల్దార్ రంగనాయకులు పాల్గొన్నారు.

### నేడు కన్వీనర్లు, గృహసారథులతో సమావేశం

**అమరాపురం:** హేమావతి విశ్రాంతి భవనంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు హేమావతి, కె.శివరం, బసవనపల్లి, నిద్రగట్ట, ఆలదపల్లి పంచాయతీల్లోని సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల సచివాలయాల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే మధ్యాహ్నం 3 గంటలకు ఉదుగూరులోని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి వ్యవసాయ క్షేత్రంలో హలుకూరు, మద్దనకుంట, అమరాపురం, తమ్మడేపల్లి, వలస, వి.అగ్రహారం పంచాయతీల వారితో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి హాజరవుతారన్నారు.

### గుంతలోకి దూసుకెళ్లిన బస్సు



**పావగడ:** పావగడ నుంచి వైఎన్ హొసకోటకు వెళ్తున్న కేఎస్ఆర్టీసీ బస్సు.. డ్రైవర్ నిర్లక్ష్యంతో అదుపు తప్పి గుంతలో పడిన సంఘటన గురువారం ఉదయం తాలూకాలోని బూదిబెట్ట గ్రామంలో చోటు చేసుకుంది. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు. పలువురు ప్రయాణికులకు చిన్న గాయాలు కావడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

### చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

**రొళ్ల:** తల్లిదండ్రులు, గ్రామ ఆరోగ్య సిబ్బంది చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీఓ రామారావు పేర్కొన్నారు. గురువారం సానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో (ఎస్‌డీజీ గోల్స్) స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు సాధించుట, కుష్టు వ్యాధి నివారణపై ఆరోగ్య, ఆశావర్కర్లు, ఐసీడీఎస్ సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్లు, పంచాయతీ రాజ్‌శాఖ సిబ్బంది, మహిళా పోలీసులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో ఎస్‌డీజీ గోల్స్‌లో ఒకటైన రక్తహీనతపై చర్చించారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి, ఆరోగ్య సూత్రాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ కిష్టప్ప పాల్గొన్నారు.

### శాంతి సమావేశం

**హిందూపురం టౌన్:** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం మత పెద్దలతో శాంతి సమావేశం జరిగింది. పేట వెంకటరమణ స్వామి రథోత్సవానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తహసీల్దార్ ప్రసాద్, సీఐ వెంకటేశ్వర్లు కోరారు. సోదర భావంతో కలసికట్టుగా రథోత్సవానికి సహకరిస్తామని మతల పెద్దలు తెలిపారు.